తెలుగు దినపత్రిక
ప్రభాత
jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 86
పేజీలు : 4
వెల : 4
మల్కాజిగిరి
సోమవారం, 09-10-2023

విలేకర్లు కావలెను
జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్ లో నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు.. కథనాలు...
ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలనుకుంటున్నారా?
మీ కలాలకు పదును పెట్టండి....
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com
9391 544 889 call me



## సచిన్' రికార్డ్ బ్రేక్.. 92 మ్యాచ్‌ల్లోనే కోహ్లీ ఇలా..

ఇండియన్స్ క్రికెట్ ఆరాధ్య దైవం.. మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్.. కానీ ఇప్పుడు ఆయన రికార్డులను తిరగ రాశాడు విరాట్ కోహ్లీ.. ప్రపంచ కప్ టోర్నమెంట్ లో భాగంగా ఆదివారం చెన్నైలో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో 200 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగింది టీం ఇండియా.. కానీ రెండు ఓవర్లలోనే మూడు వికెట్లు కోల్పోవడంతో రోహిత్ సేన కష్టాల్లో చిక్కుకున్నది. ఈ తరుణంలో బ్యాటింగ్ కు వచ్చిన విరాట్ కోహ్లీ.. కేఎల్ రాహుల్ తో కలిసి జట్టును విజయ తీరాలకు చేర్చడంలో కీలకంగా వ్యవహరించాడు. 116 బంతులకు 85 పరుగులు చేసిన విరాట్ కోహ్లీ.. మొత్తం 92 మ్యాచ్‌ల్లో 5,517 పరుగులు చేశాడు. కోహ్లీ సగటు పరుగులు 88.98. ఇంతకుముందు సచిన్ టెండూల్కర్ 124 మ్యాచ్‌ల్లో 5490 పరుగులు చేసిన రికార్డు సొంతం చేసుకున్నాడు. కానీ విరాట్ కోహ్లీ కేవలం 92 మ్యాచ్‌ల్లోనే సచిన్ రికార్డును బ్రేక్ చేశాడు.

# ఓట్లు మావే.. సీట్లు మావే..



2 లో

ముదిరాజ్ ఆత్మగౌరవ సభ హక్కుల కోసం గళం ఎత్తింది. దశాబ్దాలుగా జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించింది. ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్న పార్టీలకు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలంటూ ముదిరాజ్ జాతికి ఒక సందేశాన్ని పంపించింది. 33 జిల్లాల నుంచి ముదిరాజ్ బిడ్డలు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరయ్యారు. అన్ని పార్టీల్లోని ముదిరాజ్ ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొని వచ్చే ఎన్నికల్లో ముదిరాజ్ బిడ్డలకు మాత్రమే ఓటేయాలని పిలుపునిచ్చారు. బిజెపి అగ్ర నేత, హుజురాబాద్ ఎమ్మెల్యే, తెలంగాణ బిజెపి ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల కీలక ప్రసంగం చేశారు. ఈటల రాజేందర్ కు కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. జై ముదిరాజ్ నినాదాలతో పరేడ్ గ్రౌండ్స్ మార్మోగింది. ముదిరాజ్ హక్కులు.. సాధించుకునేందుకు రాజకీయ పోరాటాలే శరణ్యమన్నారు నేతలు.



## టీడీపీ శ్రేణుల్లో హైటెన్షన్ పిటిషన్లపై కీలక తీర్పులు

**జయభేరి, విజయవాడ :**

టీడీపీతో పాటు, ఆ పార్టీ అధినేత చంద్రబాబు అక్టోబర్ 9 ఎంతో కీలకంగా మారింది. ఏసీబీ, హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో చంద్రబాబు పిటిషన్లపై కీలక తీర్పులు రేపు వెలువడనున్నాయి. సోమవారం అయినా చంద్రబాబు బెయిల్ వస్తుందా? అనే చర్చ మొదలైంది. టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్టై నెల రోజులు గడిచిపోయింది. ఇప్పటికీ బెయిల్ రాకపోవడంతో టీడీపీ శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి. ఏసీబీ, హైకోర్టు, సుప్రీంకోర్టులో చంద్రబాబుకు సంబంధించిన పలు కేసుల్లో తీర్పులు సోమవారం వాయిదా పడిన సంగతి తెలిసిందే. దీంతో సోమవారం చంద్రబాబు కీలకంగా మారింది. సోమవారం అయినా చంద్రబాబుకు బెయిల్ వస్తుందా? అన్న చర్చ జరుగుతోంది. ఒకప్పుడు దేశ రాజకీయాల్లో కీలకంగా వ్యవహరించిన చంద్రబాబు... సీఎం జగన్ రాజకీయ ఎత్తుగడలకు చిత్తు అయ్యారని విశ్లేషకులు అంటున్నారు. బయటకు వస్తే కేసులు పెడుతున్నారని భయం టీడీపీ శ్రేణులు మొదలైందంటున్నారు. నంద్యాల పర్యటనలో ఉన్న చంద్రబాబు ఏపీ సీఐడీ స్కిల్ డెవలప్మెంట్ కేసులో సెప్టెంబర్ 9న అరెస్ట్ చేసింది. అనంతరం విజయవాడ ఏసీబీ కోర్టులో చంద్రబాబును మిగతా 2 లో



## ఏపీ లిక్కర్ పాలసీపై సీబీఐతో విచారణ జరిపించండి

**జయభేరి, పశ్చిమగోదావరి :**

ఏపీ మద్యం విధానంపై సీబీఐతో దర్యాప్తు చేయించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి... కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కోరారు. మద్యం విక్రయాలపై అమిత్ షాకు వినతి పత్రం అందించారు. ఏపీలో మద్యం విక్రయాలు, నాణ్యతపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. మద్యం విక్రయాల్లో పెద్ద కుంభకోణం ఉందని టీడీపీ, బీజేపీ ఆరోపిస్తున్నాయి. ఈ కుంభకోణంపై సీబీఐ, ఈడీలతో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేస్తున్నాయి. తాజాగా ఏపీ మద్యం విధానంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ఫిర్యాదు చేశారు. అమిత్‌షాతో ఆదివారం దిల్లీలో సమావేశమైన పురందేశ్వరి.... ఏపీకి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఏపీ మద్యం విధానంలో జరుగుతున్న అవకతవకలపై సీబీఐతో విచారణ జరిపించాలని అమిత్ షాను కోరారు. మద్యం కొనుగోళ్లు, అమ్మకాలకు సంబంధించిన విషయాలపై కేంద్ర హోంమంత్రికి వినతిపత్రం అందించారు. ఇటీవల పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలోని ఓ మద్యం షాపులో తనిఖీ చేయగా లక్ష రూపాయల విక్రయాలకు కేవలం రూ.700కు మాత్రమే డిజిటల్ మిగతా 2 లో

# భగ్గుమన్న విభేదాలు
## బుజ్జగించిన మంత్రి హరీశ్ రావు



**జయభేరి, జహీరాబాద్:**

ఎన్నికలు ముంచుకొస్తున్నసమయంలో జహీరాబాద్ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ నాయకుల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. పార్టీ గెలుపు కోసం మంత్రి హరీశ్ రావు వ్యూహాలు పన్నుతుంటే, జహీరాబాద్ బీఆర్ఎస్ నాయకులు మాత్రం, పార్టీ క్యాడర్, అధికారుల ముందే తీవ్ర ఆరోపణలు, ప్రత్యారోపణలకు, దూషణలకు దిగారు. హరీశ్ రావు మంచిర్యాల జిల్లా పర్యటన ముగించుకొని జహీరాబాద్ లో అరగంటలో హెలికాప్టర్ దిగుతుంది అనగా ఈ సంఘటన జరిగిందట. సిట్టింగ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కె.మాణిక్ రావు, డిస్ట్రిక్ట్ కోఆపరేటింగ్ అండ్ మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంస్) ఛైర్మన్ మల్కాపురం శివకుమార్ మధ్య ఈ దూషణల పర్వం 15 నిమిషాల పాటు కొనసాగింది. ఎన్నికల్లో పార్టీని నడిపించడానికి హరీశ్ రావు నియమించిన బెవరేజెస్ కార్పొరేషన్ ఛైర్మన్ దేవి ప్రసాద్ చూస్తుండగానే ఈ తతంగమంతా నడిచింది. మంచిర్యాల నుంచి హెలీకాప్టర్ లో రానున్న హరీశ్ రావుని ఆహ్వానించడానికి, అధికారులు, రాజకీయ నాయకులందరూ బర్దీపూర్ అనే గ్రామం దగ్గర ఉన్న హెలిపాడ్ దగ్గరికి చేరుకున్నారు. ఎమ్మెల్యే మాణిక్ రావు అనుచరుడైన ఒకరు తనకు తెలియకుండా, పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్న వ్యక్తికి గ్రామంలో గృహలక్ష్మి ఇచ్చారని, అతని పేరు ఎవరు లబ్ధిదారుల్లో చేర్చారో చెప్పాలని శివ కుమార్ ను ప్రశ్నించారు. తనకు గృహలక్ష్మితో ఎటువంటి సంబంధం లేదని శివకుమార్ అన్నారు. అలా మాణిక్ రావు అనుచరులకు, శివ కుమార్ కి తీవ్ర వాదోపవాదనలు జరిగాయి. తనను బాధ్యుడ్ని చేస్తున్నందుకు శివ కుమార్ తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. దేవీ ప్రసాద్, మాణిక్ రావు ఎంత వారించినా వినకుండా, హరీష్ రావు రాకముందే హెలిపాడ్ దగ్గర నుంచి వెళ్లిపోయారు. తాను పార్టీ కోసం అహర్నిశలు కష్టపడుతున్నానని, తనను ఇంకా బద్నామ్ చేస్తే సహించలేనని వెళ్లిపోయారు. ఈ హఠాత్పరిణామం పార్టీ కార్యకర్తలలో గందరగోళం నింపింది. ఇంతలో హెలికాప్టర్ లో హరీశ్ రావు దిగటం, జరిగిన పరిణామాలు మాణిక్ రావు, దేవీ ప్రసాద్ మంత్రి వివరించడం జరిగాయి. దగ్గరలో ఉన్న రెండు, మూడు గ్రామాల్లో చిన్న చిన్న కార్యక్రమాల్లో పాల్గొన్న హరీశ్ రావు, జహీరాబాద్ పబ్లిక్ మీటింగ్ కు ముందే తన కాన్వాయిను జహీరాబాద్ పట్టణంలోని శివ కుమార్ ఇంటికి మళ్లించాడు. సుమారుగా 15 నుంచి 20 నిమిషాల పాటు మాట్లాడి, శివ కుమార్ ను తనతో పాటు పబ్లిక్ మీటింగ్ తీసుకెళ్లారు. ఎన్నికలు దగ్గర పడుతున్న సమయంలో పార్టీ నాయకుల మధ్య ఇలాంటి విబేధాలు ఏ పరిణామాలకు దారి తీస్తాయో అని కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు.



## టీఎస్ఆర్టీసీ ఛైర్మన్ గా ముత్తిరెడ్డి బాధ్యతలు స్వీకరణ

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీఎస్ఆర్టీసీ) నూతన ఛైర్మన్ గా జనగాం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ బస్ భవన్ లోని టీఎస్ఆర్టీసీ ఛైర్మన్ ఛాంబర్ లో ఆదివారం ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి ఎండీ వీసీ సజ్జనార్, టీఎస్ఆర్టీసీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ (సీవోవో) డాక్టర్ వి. రవిందర్, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, కృష్ణకాంత్, పురుషోత్తం, వెంకటేశ్వర్లు, వినోద్ కుమార్ లు శుభాకాంక్షలు తెలియజేశారు. బాధ్యతల స్వీకరణ అనంతరం ఛైర్మన్ ముత్తిరెడ్డి యాదగిరెడ్డి మాట్లాడుతూ... అనుభవజ్ఞులైన ఎండీ వీసీ సజ్జనార్ నేతృత్వంలో టీఎస్ఆర్టీసీ అన్ని విభాగాల్లో ముందుకు దూసుకుపోతోందని అన్నారు. తనపై నమ్మకంతో ప్రభుత్వం ఈ బాధ్యతను అప్పగించిందని, తన శక్తి మేరకు సంస్థ అభివృద్ధికి పాటుపడతానని పేర్కొన్నారు. సంస్థ ఉద్యోగులతో తాను ఒకరిగా సమిష్టిగా పనిచేసి టీఎస్ఆర్టీసీని లాభాల బాటవైపునకు తీసుకెళ్తామని వివరించారు. టీఎస్ఆర్టీసీ ఛైర్మన్ గా తనను నియమించిన సీఎం కేసీఆర్ కు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన ఇంకా మాట్లాడుతూ ఒకప్పుడు తెలంగాణ సాధ్యమేనా అని అందరూ అనుకునేవారని కానీ నేడు అసాధ్యాన్ని సుసాధ్యం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంలోనే గొప్ప రాష్ట్రంగా నాటి ఉద్యమ నేత ముఖ్యమంత్రి కేసీఆర్ తీర్చిదిద్దారని కొనియాడారు. కేసీఆర్ ఫాలోవర్ గా తనకు ఎలాంటి బాధ్యత అప్పగించినా తన వంతు కృషి చేస్తారన్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న జనగాం మునిసిపాలిటీ దేశంలోనే అత్యుత్తమ మునిసిపాలిటీలో 3వ స్థానంలో ఉందని అన్నారు. కొన్ని నెలల క్రితం బీఅర్ఎస్ చీఫ్ కేసీఆర్ 115 మంది ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించారు. అయితే అందులో నర్సాపూర్, నాంపల్లి, గోశామహల్ నియోజక వర్గాలతో పాటు జనగాం టికెట్ ను కూడా ఆయన పెండింగ్ లో పెట్టారు. కాగా పెండింగ్ లో పెట్టినప్పటి నుంచి ముత్తిరెడ్డి తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. టికెట్ ఎలాగైనా తనకే ఇవ్వాలని కేసీఆర్ ను పలుమార్లు వేడుకున్నారు. మీడియా ముఖంగా కన్నీళ్లు సైతం పెట్టుకున్నారు. ఎవరో వచ్చి ఇక్కడ పోటీ చెయ్యడం ఏంటని పల్లా రాజేశ్వర్ రెడ్డిని పరోక్షంగా విమర్శించారు. పరోక్ష విమర్శలు కాస్త ప్రత్యక్ష విమర్శలుగా మారి జనగాం పంచాయితీ కేసీఆర్ వద్దకు చేరడంతో ఆయనకు టీఎస్ఆర్టీసీ పదవి హామీ ఇచ్చి సంతృప్తి పర్చారు.

బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం 2
వివాదాస్పదమైన శిలాఫలకం 3
నా టైమ్ నడుస్తున్నది..! 4

jayabheridaily.com
ప్రభాత జయభేరి

▶▶ మొదటిపేజీ తరువాయి

## టీడీపీ శ్రేణుల్లో హైటెన్షన్

హాజరుపర్చింది. కోర్టు చంద్రబాబు 14 రోజుల రిమాండ్ విధించింది. అనంతరం ఈ రిమాండ్ పొడిగించారు. దీంతో ఆయన రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. అక్టోబర్ 19 వరకు చంద్రబాబు జైలులోనే ఉండనున్నారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేశారని టీడీపీ శ్రేణులు రోజుకో వినూత్న నిరసనతో ప్రజల మద్దతు కోసం ప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే వైసీపీ ప్రభుత్వం ఈ నిరసనలను అడ్డుకుంటుంది. చంద్రబాబు అరెస్టును దేశంలో పలు రాజకీయ పార్టీల నేతలు ఖండిస్తున్నారు. అయితే కోర్టుల్లో మాత్రం చంద్రబాబుకు ఉపశమనం దొరకడంలేదు. ఏసీబీ, హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో పలు పిటిషన్లు దాఖలు చేసిన చంద్రబాబు లాయర్లు.. బెయిల్ కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. తనపై నమోదైన కేసుల్ని కొట్టివేయాలని చంద్రబాబు ఏసీబీ, హైకోర్టును ఆశ్రయించి భంగపడ్డారు. చివరి ప్రయత్నంగా సుప్రీంకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. క్వాష్ పిటిషన్ పై సుప్రీంకోర్టు సోమవారం కీలక ఆదేశాలు ఇచ్చే అవకాశం ఉంది. దీంతో పాటు ఏసీబీ, హైకోర్టుల్లో చంద్రబాబు కేసుల్లో కీలక తీర్పులు వెలువడనున్నాయి. స్కిల్ డెవలప్మెంట్ కేసులో బెయిల్ కోరుతూ విజయవాడ ఏసీబీ కోర్టులో చంద్రబాబు పిటిషన్ దాఖలు చేశారు. మరోవైపు చంద్రబాబు కస్టడీకి ఇవ్వాలంటూ సీఐడీ పిటిషన్ దాఖలు చేసింది. ఈ రెండు పిటిషన్లపై ఏసీబీ కోర్టులో ఇరువర్గాలు సుదీర్ఘ వాదనలు వినిపించాయి. ఈ పిటిషన్లపై శుక్రవారం విజయవాడ ఏసీబీ కోర్టు వాదనలు ముగియగా తీర్పు సోమవారానికి రిజర్వ్ చేసింది. చంద్రబాబుకు సంబంధించిన మూడు బెయిల్ పిటిషన్లపై హైకోర్టు రేపు తీర్పు ఇచ్చే అవకాశం ఉంది. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్, అంగళ్లు ఘటన, ఫైబర్ నెట్ కేసుల్లో ముందస్తు బెయిల్ కోసం చంద్రబాబు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్లపై వాదనలు విన్న హైకోర్టు తీర్పును అక్టోబర్ 9(సోమవారం) వెల్లడిస్తామని ప్రకటించింది. హైకోర్టు తీర్పులపై టీడీపీ శ్రేణుల్లో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. టీడీపీ అధినేత చంద్రబాబు రేపు కీలకంగా మారింది. స్కిల్ డెవలప్మెంట్ కు సంబంధించి ఏపీ సీఐడీ తనపై నమోదు చేసిన కేసును కొట్టేయాలని సుప్రీంకోర్టులో చంద్రబాబు దాఖలు వేసిన క్వాష్ పిటిషన్ పై ఇప్పటికే వాదనలు ముగిశాయి. ఈ కేసుకు సంబంధించి ఏపీ హైకోర్టులో సమర్పించిన ఆధారాలను తమకు అందజేయాలని సీఐడీని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ కేసులో తదుపరి విచారణ ఈనెల 9కు వాయిదా వేసింది. దీంతో రేపు చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో వాదనలు జరగనున్నాయి. రేపు వాదనలు పూర్తై తీర్పు వస్తుందా? లేకపోతే విచారణ మళ్లీ వాయిదా పడుతుందా? అనేది ఉత్కంఠగా మారింది. చంద్రబాబుకు రేపు సుప్రీంకోర్టులో రిలీఫ్ దొరుకుతోందని టీడీపీ శ్రేణులు భావిస్తున్నాయి. సుప్రీంకోర్టు ఆదేశాలతో దిగువ కోర్టుల్లో చంద్రబాబుకు ఊరట లభిస్తుందని టీడీపీ శ్రేణులు భావిస్తున్నాయి.

## ఏపీ లిక్కర్ పాలసీపై సీబీఐతో..

చెల్లింపులైనట్లు గుర్తించామన్నారు. మద్యం విక్రయాలతో వైసీపీ నేతల జేబుల్లోకి భారీ మొత్తాలు వెళ్తున్నాయని ఆరోపించారు. ప్రజల నుంచి డబ్బులు దోచుకుని ఉచితాలు ఇస్తున్నారని పురందేశ్వరి ఆరోపించారు. రాష్ట్రంలో మద్యం కుంభకోణంపై విచారణ చేసేలా బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి చొరవ తీసుకోవాలని మాజీ మంత్రి, టీడీపీ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోరారు. మద్యం అమ్మకాల్లో భారీ దోపిడీ జరుగుతోందని ఆయన ఆరోపించారు. నాసిరకం మద్యంతో ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. ప్రజల ప్రాణాలు తీస్తూ, జగనన్న సురక్ష అంటూ ప్రజల వద్దకు ఎలా వెళ్తారని ప్రశ్నించారు. జగనన్న సురక్ష అంటూ ప్రజల వద్దకు వెళ్లే అర్హత వైసీపీ నేతలకు లేదని విమర్శించారు. వైసీపీ నేతలకు చెందిన మద్యం బ్రాండ్లనే మాత్రమే లిక్కర్ షాపుల్లో పెడుతున్నారని ఆరోపించారు. ఏడాదికి సుమారు రూ.7 వేల కోట్లు లెక్కల్లో లేని మద్యం విక్రయాలు జరుగుతున్నాయన్నారు. గత నాలుగేళ్లలో రూ.28 వేల కోట్ల విలువైన మద్యం విక్రయాలకు లెక్కలు లేవన్నారని ఆక్షేపించారు. ఏపీ ఎక్సైజ్ లిక్కర్ సేల్స్ వెబ్‌సైట్‌ను ఎందుకు మూసేశారని సోమిరెడ్డి ప్రశ్నించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో సీబీఐ, ఈడీ కేసులు నమోదు చేసి డిప్యూటీ సీఎం సిసోడియా సహా చాలా మంది జైళ్లలో పెట్టారన్నారు. ఏపీలో జరుగుతున్న మద్యం కుంభకోణం ఈడీ, సీబీఐకి కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. ఏపీలో మద్యం దోపిడీ, నాసిరకం మద్యాన్ని అరికట్టాలని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



**బోడుప్పల్ నగర పాలక సంస్థ 15వ డివిజన్ లోని సూరజ్ నగర్ కాలనీ 44 లక్షల సి సి రోడ్ పనులను మేయర్ సామల బుచ్చిరెడ్డి పరిశీలించారు. త్వరగా పని పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలనీ కాంట్రాక్టర్ మున్సిపల్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొత్త దుర్గమ్మ, జనరల్ సెక్రటరీ మీసాల కృష్ణ, డివిజన్ ఇంచార్జి సిగురు రేణుక రవికుమార్ కాలానివాసులు పాల్గొన్నారు.**

**జయభేరి, మేడిపల్లి**



## మేడిపల్లి డిఐగా ఉపేందర్ రావుకు బాధ్యతలు

**జయభేరి, మేడిపల్లి :**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మేడిపల్లి పోలీస్ స్టేషన్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ (డిఐ) గా ఉపేందర్ రావు ఆదివారం పదవి బాధ్యతలు చేపట్టారు మేడిపల్లి డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న మన్మధ కుమార్ ఉప్పల్ పోలీస్ స్టేషన్ డిఐగా బదిలీ అయినారు. ఆయన స్థానంలో మేడిపల్లి డిఐగా ఉపేందర్ రావుకు బాధ్యతలు అప్పగించారు. గతంలో ఉపేందర్ రావు ఉప్పల్ పోలీస్ స్టేషన్లో డిఐ విధులు నిర్వహించారు. మేడిపల్లి డిఐగా బాధ్యతలు చేపట్టిన ఉపేందర్ రావుకు మేడిపల్లి పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపినారు.

# ఓట్లు మావే.. సీట్లు మావే..

**జయభేరి, హైదరాబాద్ :**

ముదిరాజ్ ఆత్మగౌరవ సభ హక్కుల కోసం గళం ఎత్తింది. దశాబ్దాలుగా జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించింది. ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్న పార్టీలకు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలంటూ ముదిరాజ్ జాతికి ఒక సందేశాన్ని పంపించింది. 33 జిల్లాల నుంచి ముదిరాజ్ బిడ్డలు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరయ్యారు. అన్ని పార్టీల్లోని ముదిరాజ్ ప్రజాప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొని వచ్చే ఎన్నికల్లో ముదిరాజ్ బిడ్డలకు మాత్రమే ఓటేయాలని పిలుపునిచ్చారు. బిజెపి అగ్ర నేత, హుజురాబాద్ ఎమ్మెల్యే, తెలంగాణ బిజెపి ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల కీలక ప్రసంగం చేశారు. ఈటల రాజేందర్ కు కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. జై ముదిరాజ్ నినాదాలతో పరేడ్ గ్రౌండ్స్ మార్మోగింది. ముదిరాజ్ హక్కులు.. సాధించుకునేందుకు రాజకీయ పోరాటాలే శరణ్యమన్నారు నేతలు. ఈ కార్యక్రమంలో ఈటలతో పాటుగా, ముదిరాజ్ కుల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మాజీ మంత్రి పి. చంద్రశేఖర్, బిత్తిరి సత్తి, అంబర్ పేట్ శంకర్, నీలం మధు, పులిమామిడి రాజు, కొలిపాక శ్రీను, సంతోష్, ఇతర నాయకులు పాల్గొన్నారు. తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ముదిరాజ్ ఆత్మగౌరవ సభ పెరేడ్ గ్రౌండ్స్ లో లక్షలాది మంది సమక్షంలో ఘనంగా జరిగింది. ముదిరాజ్ ఆత్మగౌరవ సభలో గర్జించిన ముదిరాజ్ సోదరులు అధికారం కోసం అందరం కలిసికట్టుగా పనిచేయాలని నేతలు పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో ముదిరాజ్ ల సత్తా ఏంటో చూపించాలని నినదించారు. అధికార బీఆర్ఎస్ పార్టీ ఒక్క ముదిరాజ్ అభ్యర్థి కూడా సీట్ ఇవ్వకపోవడం దారుణమంటూ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఇక జై ఈటల అంటూ మార్మోగిన పరేడ్ గ్రౌండ్స్**

ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో జరిగిన ముదిరాజుల ఆత్మగౌరవ సభలో హుజురాబాద్ ఎమ్మెల్యే, తెలంగాణా బిజెపి తెలంగాణ నిర్వహణ కమిటీ చైర్మన్ రాజేందర్ కీలక ఉపన్యాసం చేశారు. సభకు పోవద్దంటూ పెద్దలు హుకుం జారీ చేశారు. ఆటోలు మాట్లాడుకుంటే ఆటోలు బంద్ చేశారు సభ జరగనివ్వద్దని కుట్రలు చేశారని దుయ్యబట్టారు. బస్సులు మాట్లాడుకుంటే బస్సులు బంద్ చేశారని.. సభకు వెళ్తే ఇల్లు, పెన్షన్ రాదని, సంఘం



భవనాలు రావంటూ భయపెట్టారన్నారు. ఐనప్పటికీ పరేడ్ గ్రౌండ్ లో ముదిరాజ్ ల ఆత్మగౌరవ సభకు లక్షలాది మంది వచ్చారన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. ముదిరాజ్ జాతిని ఏ రాజకీయ పార్టీ కూడా పట్టించుకోలేదని బీసీ D నుండి A లోకి మార్చాలని కోరుతున్నా, ఏ ఒక్కరూ ముదిరాజ్ జాతికి న్యాయం చేయాలని అనుకోకపోవడం ఘోరమన్నారు ఈటల. ఎమ్మెల్యే అయిన మొదటి రోజు నుండి ముదిరాజ్ హక్కుల కోసం కొట్లాడుతున్నానన్నారు. నాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి 2008 జడ్చర్ల సభలో ముదిరాజ్ లను డి నుండి ఎ కు మారుస్తా అని ప్రకటించారు. అదే సభలో మైనారిటీలకు 4 శాతం రిజర్వేషన్ ప్రకటించారు. బీసీ ఎ రిజర్వేషన్ కానీ ఒక్క సంవత్సరం మాత్రమే అమలయ్యింది. మైనారిటీ వాళ్లు ఏడు మంది ఎమ్మెల్యేలు ఉన్నారు కాబట్టి సుప్రీంకోర్టులో వారు గెలిచారు. మనకు ఎవరు లేక పట్టించుకోవడం లేదని. ఈటల ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ ఏ కోసం డిసెంబర్ 18, 2016 న నిజాం కాలేజీలో పెద్ద సభ పెట్టాం....7 సంవత్సరాలు గడిచినా సమస్య పరిష్కారం కాలేదన్నారు ఈటల. ఇంత అన్యాయం జరుగుతుంటే పట్టించుకోని సీఎం మనకు అవసరమా అని ఈటల ప్రశ్నించారు. సీఎం మీకు సోయి ఉందా అంటూ ఈటల దుయ్యబట్టారు. మందిది మాకు కావాలని అడగలేదు, మాది మాకు కావాలని ఆడుగుతున్నామన్నారు ఈటల. నీలం మధు, శ్రీనివాస్, పులిమామిడి రాజు లేరా ? ఎందుకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వలేదని ఈటల మండిపడ్డారు. ఒకసారి నాకు అవకాశం ఇస్తే ఈనాటి వరకు ఓడిపోలేదన్నారు. నేను పొత్తుల సద్దిలాంటి వాడిని... మాదిగ మీటింగ్ కి పోతే రాజేందర్ మాదిగని, లంబాడా వాళ్ళ మీటింగ్ పోతే రాజేందర్ నాయక్ అని పిలిచేవారు, అణగారిన వర్గాల వారు ఏదో ఒక రోజు మా జీవితాలు మీ చేతుల్లో పడకపోతాయా బతుకులు మారకపోతాయా అని మాట్లాడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. 40 రోజులు అసెంబ్లీలో మీటింగ్ పెట్టి అన్నికులాలు ఎలా బాగుపడాలో ప్రణాళిక తయారుచేసిన వాడు ఈటల అని.. రాజేందర్ గుర్తు చేశారు.

**ముదిరాజ్ జనాభా 11 శాతమని..**

20 వేల కోట్ల బడ్జెట్ ఇవ్వాలన్నారు. కానీ చేప పిల్లల పేరుతో మాకు ఇచ్చేది 500 కోట్లు విదిల్చారని... ఇదేం మర్యాద అని మండిపడ్డారు. ఈ వేదిక మీద నుండి డిమాండ్ చేస్తున్న చేపపిల్లలు కాదు డబ్బులు ఇవ్వండి మేమే కొనుక్కుంటాం. ప్రాజెక్టుల్లో, చెరువులలో సంపూర్ణ అధికారం మత్స్యకారులకు ఇవ్వాలని ఈటల డిమాండ్ చేశారు. ప్రతి మత్స్యకారునికి సభ్యత్వం ఇవ్వాలన్నారు. కేజీ కల్చర్ పద్ధతిలో చేపలు పెంచేందుకు యువతకు నిధులు ఇవ్వాలన్నారు. ప్రాజెక్ట్స్ లో సోలార్ పానెల్స్ పెట్టి మా ఉపాధి పోగొడితే వాటిని పగలగిలొట్టుడు ఖాయమని ఈటల హెచ్చరించారు. జనాభా ప్రకారం 11 ఎమ్మెల్యే సీట్లు ముదిరాజ్ లకు ఇవ్వాలన్నారు. అరే మీరు ఏం చేయగలరు అని బీఆర్ఎస్ ఒక్క సీటు ఇవ్వకుండా మన ఆత్మగౌరవం మీద దెబ్బకొట్టిందన్నారు. ముదిరాజ్ జాతి అంతా స్పందించింది. మామీద నమ్మకం లేనప్పుడు మేమెందుకు మీకు ఓట్లు వేయాలని బీఆర్ఎస్ ముదిరాజ్ లు యుద్ధం ప్రకటించారన్నారు. బీసీలు 52 శాతం జనాభాకు 9 మంత్రి పదవులు రావాలి కానీ ఇవ్వడం లేదని.. తిరగబడే సమయం ఆసన్నమైందన్నారు. దళిత ముఖ్యమంత్రి ఇవ్వకుండా కేసీఆర్ ద్రోహం చేసి... గిరిజనులకూ అన్యాయం చేశారు. చేపపిల్లలు ఇచ్చారని జేజేలు కొడితే మన బతుకులు మారవన్నారు. ముదిరాజ్ జాతిని చూసి మిగిలిన జాతులు అన్నీ కదం తొక్కారన్నారు. అన్ని జాతులను ఐక్యం చేసే బాధ్యత మన చేతుల్లో ఉందన్నారు. రాజ్యాధికారం రావాలంటే ఓపికగా ఉండాలన్న ఈటల... ఎన్నాళు ఈ బానిస బతుకులు... పిడికిలి బిగించాలన్నారు.

ఓట్లు మావే సీట్లు మావే... ఇదే మన నినాదం అందుకోవాలని ఈటల పిలుపునిచ్చారు. ముదిరాజ్ ఆత్మగౌరవ సభలో ప్రసంగించిన మాజీ మంత్రి పి చంద్రశేఖర్ అందరం కలిసికట్టుగా పోరాడితే సాధించలేనిది ఏది లేదని పిలుపునిచ్చారు పి చంద్రశేఖర్ ఇటీవల రాష్ట్రంలో ఇంతటి పెద్ద సభ ఇటీవల జరగలేదని ఒక కులం పిలుపుతో ఇంత ఘనంగా సభ జరగడం గొప్ప విషయం అని చెప్పారు. తెలంగాణలో ముఖ్యమంత్రి అవ్వడానికి కావాల్సిన అర్హతలన్నీ ఈటల రాజేందర్ కు ఉన్నాయని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. కెసిఆర్ ముదిరాజులను అనవసరంగా కేలుకున్నారని.. హక్కుల కోసం పోరాడితే పోయేదేమీ లేదని చంద్రశేఖర్ చెప్పారు. 119 మంది ఎమ్మెల్యే అభ్యర్థుల్లో ఒక్కరంటే ఒక్కరు కూడా ముదిరాజ్ బిడ్డ దొరకలేదా అంటూ బిఆర్ఎస్ నేత నీలం మధు ముదిరాజ్ సీఎం కేసీఆర్ ను సభ సాక్షిగా ప్రశ్నించారు. ముదిరాజ్ లు ఆత్మగౌరవ సభ ఇంకెన్నాళ్లు చేసుకోవాలంటే ఆవేదన వ్యక్తం చేశారు జర్నలిస్ట్ బిత్తిరి సత్తి. తెగిస్తే హక్కులు సాధించుకోవచ్చని అందుకు కుల సంఘాలు ప్రణాళిక రూపొందించాలని ఆయన పిలుపునిచ్చారు. ముదిరాజ్ బిడ్డలు హక్కులు సాధించుకునే వరకు పోరాడాలని అంబర్ పేట శంకర్ విజ్ఞప్తి చేశారు. వచ్చే ఎన్నికల్లో ముదిరాజ్ లకే ఓటేయాలని ముదిరాజ్ లకు అన్యాయం చేసిన వారిని తరిమికొట్టాలని సభా వేదిక నుంచి నాయకులు ముదిరాజ్ సోదరులకు పిలుపునిచ్చారు. మన ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన ముదిరాజ్ ఆత్మగౌరవసభ విజయవంతం అయ్యింది. దీనికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదములు.

## రెండు రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ విడుదల ?

**జయభేరి, హైదరాబాద్**

తెలంగాణ సహా ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు రెండురోజుల్లో కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. 8 నుంచి 10వ తేదీలోపు ఏ క్షణమైన షెడ్యూల్ విడుదల కావచ్చని ఈసీ వర్గాలు తెలిపాయి. తెలంగాణ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్, మిజోరం రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరగాల్సి ఉన్నది. ఈ ఎన్నికల ప్రక్రియ నవంబర్ రెండోవారంలో మొదలై డిసెంబర్ మొదటి వారంలో ముగుస్తుందని ఈసీ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా వెల్లడించింది. రాజస్థాన్, తెలంగాణ, మధ్యప్రదేశ్, మిజోరంలో పోలింగ్ ఒకే దశలో నిర్వహించాలని ఈసీ ప్రాథమికంగా నిర్ణయించినట్టు సమాచారం. ఛత్తీస్గఢ్లో రెండు దశల్లో నిర్వహించనున్నట్టు తెలిసింది. 2018లో కూడా ఇలాగే పోలింగ్ నిర్వహించారు.

## బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం

**జయభేరి, కాప్రా :**

డాక్టర్ ఏ.ఎస్.రావు నగర్ డివిజన్ అనుపురం ఫంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి విచ్చేశారు. వారు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ నా మీద నమ్మకంతో టికెట్టు ఇచ్చారు. మీరు రెండు నెలలు ఎలక్షన్లో నా గురించి పని చేసి గెలిపిస్తే ఐదు సంవత్సరాలు మీ గురించి ఎల్లవేళలా మీకోసం పని చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ఎలక్షన్లలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు మిమ్మల్ని కూడా కంటికి రెప్పలా కాపాడుకుంటానని చెప్పారు. ప్రభుత్వ పథకాలు అందనివారికి ఎలక్షన్ల తర్వాత తప్పకుండా అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ డివిజన్లో ఒక



గ్రంథాలయం సాంక్షన్ చేయించానని చెప్పారు. డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ లో సెటిలర్ అనే పదం ఉండొద్దని ఈ గడ్డమీద నివశిస్తున్న అందరూ తెలంగాణ వాసులనే అన్నారు. హైదరాబాదును ఐటీ రంగంలో అభివృద్ధి చేసిన మజి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేయడం తీవ్రంగా ఖండించారు. మైనారిటీ సోదరులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని చెప్పాడు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కాసం మహిపాల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో తాడూరి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, గొల్లూరు అంజయ్య, బేతాళ బాలరాజు మురళి పంతులు, షేర్ మనేమ్మ, కందుల లక్ష్మీనారాయణ, పెద్దాపురం కుమారస్వామి, శోభా రెడ్డి దుర్గ, రామ తులసి, రమేష్‌చారి, దత్తు, రియాజ్, అనుబంధ సంస్థల అధ్యక్షులు సురేందర్ చారి, శ్రీనివాస్ గౌడ్, నారా జనార్ధన్, కే కృష్ణ. పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ కాలనీ సంఘాల నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మోడీ సంక్షేమ పథకాలతోనే బిజెపిలో పలువురు చేరికలు

### మేడ్చల్ పట్టణ బిజెపి అధ్యక్షులు - కొండం ఆంజనేయులు ముదిరాజ్

**జయభేరి, మేడ్చల్ :**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన సంక్షేమ పథకాలపై ఆకర్షితులై భారతీయ జనతా పార్టీలో ఇతర పార్టీలకు చెందిన నాయకులు స్వచ్ఛందంగా చేరుతున్నారని మేడ్చల్ మున్సిపల్ పట్టణ బిజెపి అధ్యక్షులు ఖండం ఆంజనేయులు ముదిరాజ్ వెల్లడించారు. ఆదివారం మేడ్చల్ మున్సిపల్ పట్టణంలోని 14వ మున్సిపల్ వార్డులో బాలాజీ నగర్ లో బిజెపి జండా ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా వార్డుకు చెందిన పలువురు యువకులు భాజపాతీర్థం పుచ్చుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ నీతి నిజాయితీతో కూడిన పరిపాలన అందిస్తూ ప్రజలకు అన్ని సౌకర్యాలను కల్పిస్తున్న విషయాన్ని దేశ ప్రజలు గమనిస్తున్నారని ఆయన తెలియజేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే రాష్ట్ర



ప్రజలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతారని ఆశించిన ప్రజలు కేసీఆర్ కుటుంబం వల్ల ఫలితాలను పొందలేక పోతున్నారని ఆంజనేయులు ముదిరాజ్ ఆరోపించారు. అనంతరం జిల్లా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు గౌరరం జగన్ గౌడ్ మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజల సంక్షేమానికి అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలను గడప గడపకు తిరిగి తెలియజేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పికెట్ నర్సింగ్, మున్సిపల్ పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి జాకట ప్రేమ్ దాస్, పట్టణ ఉపాధ్యక్షులు చెరువుకొమ్ము శ్రీనివాస్ గౌడ్, సుధాకర్ రెడ్డి, రాఘవరెడ్డి, రతన్, కాలేరు శ్రీకాంత్, నాగరాజు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ తొలి జాబితా ఇదేనా?

బీజేపీ అభ్యర్థుల తొలిజాబితా ఇదేనంటూ సోషల్ మీడియాలో ఓ లిస్ట్ చక్కర్లు కొడుతోంది. 40 మందితో ఉన్న ఈ లిస్ట్ ను రాష్ట్ర నాయకత్వం అధిష్టానానికి పంపినట్లు సమాచారం. వీటిలో స్వల్ప మార్పులతో అధిష్టానం అంగీకరించే అవకాశం ఉందని తెలుస్తోంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడడంతో బీజేపీ అభ్యర్థుల ఖరారుకు సిద్ధమైంది. 40 మందితో బీజేపీ తొలి జాబితా సిద్ధమైందని ప్రచారం జరుగుతోంది. ఈ జాబితాను బీజేపీ రాష్ట్ర నాయకత్వం అధిష్టానికి పంపించిందని తెలుస్తోంది. బీజేపీ అగ్రనాయకత్వం ఈ జాబితాను పరిశీలించిన తర్వాత అమావాస్య తరువాత ఈ నెల 15 లేదా 16న 38 మందితో తొలి జాబితాను విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. మూడు జాబితాల్లో 119 మంది అభ్యర్థులను బీజేపీ ప్రకటించనున్నట్లు సమాచారం. బీజేపీ తొలి జాబితా ఇదేనంటూ సోషల్ మీడియాలో ఓ లిస్ట్ చక్కర్లు కొడుతోంది. ఈ జాబితాపై బీజేపీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.

**తొలి జాబితా...**

అంబర్‌పేట కిషన్ రెడ్డి
గోషామహల్ విక్రమ్ గౌడ్
ఖైరతాబాద్ చింతల రామచంద్రారెడ్డి
గద్వాల డీకే అరుణ
తాండూరు కొండా విశ్వేశ్వర్ రెడ్డి
ఆర్మూర్ ధర్మపురి అర్వింద్
హుజురాబాద్ ఈటల రాజేందర్
కరీంనగర్ బండి సంజయ్
మునుగోడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
ముషీరాబాద్ బండారు విజయలక్ష్మి
సనత్‌నగర్ మర్రి శశిధర్ రెడ్డి
ఉప్పల్ ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్
మల్కాజిగిరి రాంచందర్‌రావు
మహేశ్వరం అందెల శ్రీరాములు యాదవ్
కల్వకుర్తి తల్లోజు ఆచారి
మహబూబ్‌నగర్ జితేందర్ రెడ్డి
ఇబ్రహీంపట్నం బూర నర్సయ్య గౌడ్
కుత్బుల్లాపూర్ కూన శ్రీశైలం గౌడ్
భువనగిరి గూడూరు నారాయణ రెడ్డి
ఆలేరు కాసం వెంకటేశ్వర్లు
చొప్పదండి బొడిగే శోభ
వరంగల్ తూర్పు ఎర్రబెల్లి ప్రదీప్ రావు
సూర్యాపేట సంకినేని వెంకటేశ్వర్లు
పరకాల గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి
భూపాలపల్లి చందుపట్ల కీర్తిరెడ్డి
వేములవాడ చెన్నమనేని వికాస్ రావు
ఆదిలాబాద్ పాయల్ శంకర్
బోథ్ సోయం బాపూరావు
దుబ్బాక రఘునందన్ రావు
రాజేంద్రనగర్ తోకల శ్రీనివాస్ రెడ్డి
వర్ధన్నపేట కొండేటి శ్రీధర్
మహబూబాబాద్ హుస్సేన్ నాయక్
సికింద్రాబాద్ బండ కార్తీక రెడ్డి
నర్సంపేట రేవూరి ప్రకాశ్ రెడ్డి
నిర్మల్ మహేశ్వర్ రెడ్డి
వరంగల్ పశ్చిమ ఏనుగుల రాకేశ్ రెడ్డి
స్టేషన్ ఘన్‌పూర్ విజయరామారావు

# పల్లెలు దావఖానాలు ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి

**జయభేరి, అక్టోబర్ 8:**

వైద్య, విద్యకు చిరునామాగా తెలంగాణ రాష్ట్రం మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దెమర్రి గ్రామంలో రూ. 20 లక్షల నిధులు, కేశవపూర్ గ్రామంలో రూ. 20 లక్షల నిధులతో నిర్మించిన పల్లె దావఖానాలు మరియు 10 లక్షల నిధులతో నిర్మించిన మల్టీ ఫంక్షన్ హాల్ ను ఆదివారం రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పని చేస్తున్నారని మారు మూల పల్లెలకు సైతం పల్లె దవాఖానలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.





గతంలో గ్రామీణ ప్రాంతాల్లో సరైన వైద్య సదుపాయాలు లేక సమయానికి వైద్య చికిత్స అందక ప్రజలు ఇబ్బంది,పడ్డారన్నారు ఇప్పుడు గ్రామాల్లో అన్ని సదుపాయాలతో పల్లె దవాఖానాలు ఏర్పాటు చేశామని ప్రజలు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ శ్రీనివాస్, ఎంపీపీ హరిక మురళి గౌడ్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, విష్ణు గౌడ్, సర్పంచులు, ఎంపిటీసీలు, వార్డు సభ్యులు తదిదరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ లో భారీగా చేరికలు

**జయభేరి, ఉప్పల్ :**

చిల్కానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిఎం.కుమార్(బుచ్చి) మరియు అతని మిత్ర బృందం బీఆర్ఎస్ పార్టీ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. చిల్కానగర్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాస శేఖర్ నేతృత్వంలో జరిగిన చేరికల కార్యక్రమంలో మేకల కుమార్, హనుమాన్ సింగ్, బి.కిరణ్ కుమార్, డి కిషన్, డి.రవి, బాబు యాదవ్, పి.నాగిరెడ్డి, శ్రీధర్ చారి తదితరులు పార్టీలో జాయిన్ అయ్యారు. మేకల జీవన్ కుమార్, బోన.అనీష్, పొట్ట వినోద్ కుమార్ తదితర పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు.





## రత్నాలయం శ్రీవేంకటేశ్వర ఆలయంలో నవ దుర్గా యాగం

**జయభేరి, అక్టోబర్ 8 :**

ఈ నెల 13, 14, 15 తేదీలలో శామీర్ పేట్ మండలం అలియాబాద్ చౌరస్తాలోని రత్నాలయంలో నిర్వహించనున్న నవదుర్గా యాగంలో భాగంగా ఆదివారం ద్రవ్య సమర్పణం, ఘోష యాత్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నాలయ ఆలయ ఛైర్మన్ టి.ఆర్.వెంకటేశ్ మాట్లాడుతూ బ్రహ్మశ్రీ ఉన్నికృష్ణన్ నంబూద్రి ఆధ్వర్యంలో నిర్వహించనున్న నవదుర్గా యాగం ప్రారంభోత్సవంలో భాగంగా ద్రవ్య సమర్పణం, ఘోష యాత్ర కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ పవిత్రమైన యాగంలో భక్తులు పాలు పంచుకొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆయన తెలిపారు. అనంతరం బ్రహ్మశ్రీ ఉన్నికృష్ణన్ నంబూద్రి మాట్లాడుతూ శామీర్‌పేట సమీపంలోని రత్నాలయం శ్రీవేంకటేశ్వర ఆలయంలో 13,14, 15 తేదీల్లో నవ దుర్గా యాగం నిర్వహించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్రహ్మశ్రీ నారాయణ జీ మండలేశ్వర్, మాదవన్ నంబూద్రి లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## మహిళలకు బతుకమ్మ చీరలు

**జయభేరి, అక్టోబర్8 :**

శామిర్ పేట్ గ్రామ పంచాయతీలో ఆదివారం గ్రామ సర్పంచ్ విలసాగరం బలమణి చేతుల మీదుగా మహిళలకు బతుకమ్మ చీరలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆడపడుచులకు బతుకమ్మ. పండగ సందర్భంగా చీరలు అందజేయడం ఆడపడుచులకు ఒక కానుకగా, తెలంగాణలో సంస్కృతి, సాంప్రదాయాలకు నిలయమైన బతుకమ్మ పండుగను ప్రశాంత వాతావరణంలో ఆడపడుచులు జరుపుకోవాలని కోరారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కుల, మతాలు, రాజకీయాలకు, అతీతంగా బతుకమ్మ, దసరా పండుగను ఘనంగా జరుపుకోవాలని తెలియజే శారు. మండల, గ్రామ ప్రజానీకానికి, యువకులకు, ప్రజాప్రతినిధులకు, రాజకీయ నాయకులకు,వివిధ పార్టీల శ్రేణులకు, అధికారులకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డ్ నెంబర్ నవీన్ మహిళలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మ విగ్రహం ఎర్పాటు చేయాలి

**జయభేరి, ఉప్పల్ :**

రామాంతపూర్ డివిజన్ రజకసంఘ అద్వర్యం లో ఎర్పాటు చేసిన మీటింగ్ లో పాల్గొన్న ఉప్పల్ నియొజకవర్గ బిఅర్ఎస్ పార్టీ ఎమ్మేల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి. ఈ రొజు జరిగిన రజకసంఘ మీటింగ్ లో పాల్గొని వారి సమస్యలను స్వయాన అడిగితేలుసుకున్నారు. వారి ప్రధాన సమస్య కొత్త బోర్ ఏర్పాటు, చాకలి ఐలమ్మ విగ్రహం ఎర్పాటు చేయాలి అని కొరగా సమస్య ఎలాంటిదైనా సాధ్యమైనంత త్వరగ పూర్తీ చేయిస్తానని తెలిపారు. రజకసంఘ వారు అందరు బండారు లక్ష్మా రెడ్డి కి మద్దత్తు తెలిపారు. ఈ కార్యక్రమం లో రజకసంఘ వారు అధ్యక్షులు లింగమయ్య, జనరల్ సెక్రటరి దానయ్య, ఉప్పల్ నియొజకవర్గ బిఅర్ఎస్ నాయకులు గంథం నాగెశ్వరావు,శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి హబ్సిగూడ డివిజన్ పరిధిలోని క్యాంప్ 3, 4, 5 లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేసిన ఉప్పల్ నియోజకవర్గ BRS పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో BRS రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు, BRS పార్టీ హబ్సిగూడ డివిజన్ ప్రెసిడెంట్ Dr. BV చారి, ప్రధాన కార్యదర్శి సొమి రెడ్డి, గ్యార ఉపేందర్, లక్ష్మి నారాయణ, మనోహర్, శంకర్, బాల నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

**జయభేరి, ఉప్పల్**



కాప్రా ఈద్గా కమిటీ వైస్ ప్రెసిడెంట్ S. A. రహీమ్ ఆధ్వర్యంలో జరిగిన ముస్లిం మైనారిటీ జల్సా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి.

**జయభేరి, కాప్రా**





## యువత ఉన్నత శిఖరాలను అవరోధించాలి

**జయభేరి, ఘట్ కేసర్ :**

యువతకు క్రీడా సామాగ్రిని పంపిణీ చేసిన పోచారం మున్సిపల్ చైర్మన్ బోయినపల్లి కొండల్ రెడ్డి. ఈ సందర్భంగా పోచారం మున్సిపల్ 9వ వార్డ్ కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి గారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మంచి ఆలోచన దృక్పథంతో యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చెడు మార్గంలో ప్రయాణించకుండా, యువత క్రీడారంగంలో రాణించే విధంగా మంచి ఆలోచనతో క్రీడా సామాగ్రిని రాష్ట్ర ప్రభుత్వం వారు అందించడం శుభసూచికమని, తద్వారా తెలంగాణలో యువత క్రీడారంగంపై ఆసక్తి చూపెట్టడం ద్వారా మంచి ఫలితాలనుస్తూ భవిష్యత్తులో క్రీడారంగంలో ఉన్నత శిఖరాలను అవరోధించని, ఇలాంటి ఉన్నతమైన ఆలోచనలు, అమలు చేయడం సీఎం కేసీఆర్ ద్వారానే తద్యమని, రాబోయే ఎలక్షన్స్ లో సీఎం కేసీఆర్ హయాంలో తెలంగాణ ప్రభుత్వ మరోసారి ఏర్పడడం తాద్యమని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేవలం తెలంగాణ ప్రజానీకాన్ని అన్ని విధాలుగా డెవలప్మెంట్ చేసి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని చాటిచెప్పే విధంగా అభివృద్ధి చెందుతున్న ఆశాభావం వ్యక్తం చేయడం జరిగింది పోచారం మున్సిపల్ చైర్మన్ బోయినపల్లి కొండల్ రెడ్డి.



## వార్డు అభివృద్ధికి కృషి చేస్తా:కౌన్సిలర్ కురుమ మహేష్

### రూ.34 లక్షల నిధులతో అంతర్గత మురికి కాలువ పనులు ప్రారంభం

**జయభేరి, మేడ్చల్ :**

వార్డు అభివృద్ధికి కృషిచేస్తానని మేడ్చల్ పట్టణ 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ అన్నారు. ఆదివారం మేడ్చల్ మున్సిపల్ పట్టణంలోని 23వ మున్సిపల్ వార్డులో రూ.34 లక్షల నిధులతో సిసి రోడ్లు,అంతర్గత మురికి కాలువ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపిక నరసింహారెడ్డి కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గంలోని మేడ్చల్ మున్సిపల్ పట్టణంలో ప్రజలకు మెరుగైన వసతుల కల్పనే ధ్యేయంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి ముందుకు సాగుతున్నారని ఆయన కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం వల్లనే మున్సిపాలిటీల అభివృద్ధి జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి.మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపిక నరసింహారెడ్డిల సహాయ సహకారాలతో 23వ వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నట్లు మహేష్ కురుమ వెల్లడించారు.మున్సిపల్ పట్టణంలోని 23వ మున్సిపల్ వార్డులో అంతర్గత మురికి కాలువలు.సిసి రోడ్లు.బిటి రోడ్లు.వీధి దీపాలు.ఇంటింటికి నీళ్లు.చెత్త సేకరణ.ప్రధానకూడళ్ళల్లో ఐమాక్స్ లైట్లను ఏర్పాటు చేయడం జరిగిందని కౌన్సిలర్ మహేష్ కురుమ తెలియజేశారు.మేడ్చల్ మున్సిపల్ పట్టణంలోని 23వ వార్డును అన్ని వార్డుల కంటే అభివృద్ధిలో ముందు స్థానంలో నిలబెట్టడానికి కృషి చేస్తానని ఆయన చెప్పారు.మున్సిపల్ పట్టణ ఎన్నికల్లో నాపై ఎంతో నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించిన వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని వార్డులో ఏ సమస్య ఉన్నప్పటికీ తన దృష్టికి తీసుకొస్తే అప్పటికప్పుడే పరిష్కారానికి కృషి చేస్తానని మహేష్ కురుమ స్పష్టం చేశారు.మున్సిపల్ 23వ వార్డులో రాజకీయ స్వార్థంతో కాకుండా కుటుంబ సభ్యులుగా భావించి వార్డు ప్రజల సౌకర్యార్థం కోసం అన్ని ఏర్పాట్లు చేయడం నా కర్తవ్యమని కౌన్సిలర్ మహేష్ కురుమ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సిహెచ్ రమేష్.మేడ్చల్ మాజీ ఉప సర్పంచ్ మర్రి నర్సింహారెడ్డి.కౌన్సిలర్ మర్రి శ్రీనివాస్ రెడ్డి. వర్క్ ఇన్స్పెక్టర్ లావణ్య 23వ వార్డు టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కౌడే శ్రీశైలం కురుమ నాయకులు మర్రి విక్రం రెడ్డి.చాకలి యాదగిరి.మహమ్మద్ ఉమ్మర్. సత్యనారాయణరెడ్డి.అంజిరెడ్డి.మహమ్మద్ సాబీర్. సయ్యద్ అఖిల్.లవంగు రాకేష్ వంజరి.సుప్రీత్ గుప్తా.మహమ్మద్ ఫిరోజ్.అమీర్.బబ్లు మున్సిపల్ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





## ఆయుష్మాన్ భారత్ ను సద్వినియోగం చేసుకోవాలి

**జయభేరి, మేడ్చల్ :**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశ పెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గుండ్లపోచంపల్లి 9వ వార్డు కౌన్సిలర్ సముద్రాల హంసారాణి కృష్ణగౌడ్ అన్నారు.ఆదివారం మున్సిపల్ పరిధిలో సుమారు 7 వందల మందిని ఆయుష్మాన్ భారత్ పథకంలో చేర్పించి లబ్ధిదారులకు కార్డులు అందజేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ హంసా రాణి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అందరికి ఆరోగ్య భద్రత బీమా కల్పించిందని,ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య భీమా కార్డుతో 5 లక్షల రూపాయల మేరకు వైద్యం చేయించుకునేలా కేంద్రం పతకాన్ని రూపకల్పన చేసినట్లు ఆమె పేర్కొన్నారు.భారతదేశంలో ఈ పథకం వలన పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించడం తోపాటు తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఆయుష్మాన్ భారత్ కార్డుకు అర్హులని ఆమె స్పష్టం చేశారు.గుండ్లపోచంపల్లి మున్సిపల్ పట్టణ పరిధిలోని పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు ఆయుష్మాన్ భారత్ పథకంలో చేర్పించి కార్డులను ఇప్పించడం సంతోషంగా ఉందని కౌన్సిలర్ హంస రాణి కృష్ణగౌడ్ వెల్లడించారు.



## వివాదాస్పదమైన శిలాఫలకం

- ఈ నెల 5న సొసైటీ నూతన భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన
- లక్ష్మాపూర్ పేరు లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు
- మాకు ఆత్మభిమానం ఉంటుందని గ్రామస్తుల ఆవేదన
- సంబంధిత శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్



**జయభేరి, అక్టోబర్ 8 :**

శామీర్ పేట రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ముడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామ రెవిన్యూ పరిధిలోని 165 సర్వే నెంబరు (పాత రికార్డు ప్రకారం)లో సొసైటీ నూతన భవన నిర్మాణం కోసం ఈ నెల 5న మంత్రి మల్లారెడ్డి చేతులమీదుగా శంకుస్థాపన కోసం ఏర్పాటు చేసిన శిలాఫలకం వివాదాస్పమైనది. శిలాఫలకంలో లక్ష్మాపూర్ గ్రామం పేరు లేకపోవడంతో ఆదివారం లక్ష్మాపూర్ గ్రామంలో యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అయితే గ్రామానికి సంబంధించిన సమస్య కావడంతో ఈ సమావేశంలో పార్టీలకతీతంగా నాయకులు, యువజన సంఘాల ప్రతినిధులు, గ్రామస్తులందరూ పాల్గొని చర్చించారు. తమ గ్రామ పరిదిలో సొసైటీ భవన నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన శిలాఫలకంలో తమ గ్రామం పేరు లేకపోవడంతో గ్రామస్తులందరు ముక్త కంతముతో ఖండించారు. శిలాఫలకంపై పేరు లేకపోవడం అన్నది చాలా సున్నితమైన అంశమని మనోభావాలు దెబ్బతినే ప్రమాదం ఉందని భవిష్యత్తు లో ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను కోరారు. వెంటనే శిలాఫలకంలో మార్పులు చేర్పులు చేసి లక్ష్మాపూర్ గ్రామం పేరుతో పాటు జిల్లా పేరు కూడ తప్పుగా నమోదు చేశారు దాన్ని కూడా సరి చేసి నూతన శిలా ఫలకం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. లేనిచో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. శిలాఫలకం పైన గ్రామము పేరు మర్చిపోవడం ఎంతవరకు సమంజసమని అధికారుల దృష్టికి తీసుకెళ్లారా లేదా సంబంధిత శాఖ అధికారులపై చర్యలు తీసుకోమని అడిగారా లేదా అని గ్రామ సర్పంచ్ సింగం ఆంజనేయులు, ఉప సర్పంచ్ కటికెల వైద్యనాథ్, స్థానిక ఎంపీటీసీ పారుపల్లి నాగరాజుని గ్రామస్తులు ఈ సందర్భంగా నిలదీశారు. అనంతరం యువజన సంఘాల నాయకులూ దీనికి నిరసనగా శిలాఫలకం వద్దకు వెళ్ళి నల్ల బట్టతో శిలాపలకమునకు చుట్టి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సింగం ఆంజనేయులు, ఉప సర్పంచ్ కటికెల వైద్యనాథ్,స్థానిక ఎంపీటీసీ పారుపల్లి నాగరాజు, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు తోట పరమేశ, యువ నాయకులు క్యాతం మధు క్రిష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బండి జగన్నాథం, గ్రామ జెఏసి చైర్మెన్ సింగం భాగయ్య, నాయకులు ఎం సత్యనారాయణ, బందెల ప్రభాకర్, సింగం నర్సింగ్ రావు, చినలచ్చ శ్రీనివాస్ , ఉపేందర్ రావు, క్యాతం రవి, కటికేల కరుణాకర్, సింగం రాకేష్, బండి రవీందర్, పారుపల్లి ఎల్లం, బండి నవీన్, వట్టెం కరుణాకర్, షావుకారి, గౌటే శ్రీనివాస్, సాయి చారీ , యువజన సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## రాజమౌళి సినిమాలో లేడీ విలన్‌గా?

రాజమౌళి సినిమాలో లేడీ విలన్.. వినటానికి కొత్తగా ఉందికదూ.. కానీ ఫిలింవర్గాలు నిజమే అంటున్నాయి. త్వరలో మహేశ్‌బాబుతో ఆయన రూపొందించనున్న సినిమాలో పవర్‌ఫుల్ లేడీ విలన్ పాత్ర ఉంటుందట. ఆ పాత్ర సినిమాకే హైలైట్ కానుందట. మొదట ఐశ్వర్యరాయ్‌ని ఈ పాత్ర కోసం అడిగారట రాజమౌళి. అయితే.. ఏమైందోఏమో చివరకు కాజల్ అగర్వాల్ ఖరారైనట్టు తెలుస్తున్నది. రాజమౌళి 'మగధీర'లో మిత్రవిందగా యువతరాన్ని ఉర్రూతలూగించింది కాజల్. మళ్లీ ఇప్పుడు అదే రాజమౌళి దర్శకత్వంలో నెగెటివ్ పాత్ర చేయనుండటం నిజంగా ఆసక్తికరమైన విషయమే. ఈ చిత్రాన్ని రచయిత విజయేంద్రప్రసాద్ రెండు భాగాలుగా రాయాలనుకున్నారట. అయితే దర్శకుడు రాజమౌళి అభిప్రాయం ఏంటో తెలియాల్సివుంది.





## నా టైమ్ నడుస్తున్నది..!

రష్మికను నేషనల్ క్రష్ అని ఏ ముహూర్తంలో అన్నారోగానీ, అందుకు తగ్గట్టే తన సినిమాలతో ఆలిండియా మొత్తాన్ని షేక్ చేసేస్తున్నది. త్వరలో సందీప్‌రెడ్డి వంగా 'యానిమల్'తో మరోసారి బాలీవుడ్ ప్రేక్షకులను పలకరించనున్నది. మరోపక్క తెలుగులో 'రెయిన్‌బో' అనే లేడీ ఓరియెంటెడ్ సినిమాను షురూ చేసేసింది. దేవ్‌మోహన్ హీరోగా చేస్తున్న ఈ చిత్రానికి శాంతా రుబన్ దర్శకుడు. ఫిబ్రవరిలో ఈ సినిమా విడుదల కానున్నట్టు సమాచారం. ఇక విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి సినిమా వేసవిలో విడుదల అంటున్నారు. ఇక ఆగస్ట్ 15న 'పుష్ప 2' ఎలాగూవుంది. వీటితోపాటు రాహుల్ రవీంద్రన్ లేడీ ఓరియెంటెడ్ సినిమా, ధనుష్ హీరోగా శేఖర్‌కమ్ముల పాన్ ఇండియా సినిమా.. అసలు ఈ లైనప్ చూస్తుంటే మరో రెండేళ్ల పాటు రష్మిక క్యాలెండర్ ఖాళీలేనట్లు కనిపిస్తున్నది. ఈ విషయంపై రష్మిక మాట్లాడుతూ 'మనం తినే గింజలపై దేవుడు పేర్లు రాస్తాడంటారుకదా. నన్నడిగితే నటీనటులు పోషించే పాత్రలపై కూడా పేర్లు రాస్తాడు అని నమ్ముతాను. ప్రతి ఒక్కరికీ ఒక మంచి టైమ్ ఉంటుంది. ప్రస్తుతం నాకు నడుస్తుంది అదే. అయితే.. ఎక్కువ సినిమాలు చేస్తున్నానన్న ఆనందంగా కంటే, మంచి కథలు దొరుకుతున్నాయన్న ఆనందమే ఎక్కువగా ఉంది' అని చెప్పింది.



## అభిమాన సంఘాలకు దూరం

సీనియర్ నటుడు జగపతిబాబు ఓ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకనుంచి తాను అభిమాన సంఘాలకు, ట్రస్ట్‌లకు దూరంగా ఉండబోతున్నానని తెలిపారు. ఈ సందర్భంగా ఎక్స్‌లో (ట్విట్టర్) ఓ పోస్ట్ చేశారు. 'నా 33 ఏండ్ల సినీ కెరీర్‌లో అభిమానులను నా ఉన్నతికి ప్రధాన కారణంగా భావించాను. వాళ్ల కష్టాల్లో తోడుగా, నీడగా నిలిచాను. అభిమానులంటే ప్రేమను అందించే వాళ్లని మనస్ఫూర్తిగా నమ్మాను. కొంతమంది అభిమానులు ప్రేమకంటే ఆశించటం ఎక్కువైపోయింది. చివరకు నన్ను ఇబ్బంది పెట్టే పరిస్థితికి తీసుకొచ్చారు. మనసు ఒప్పుకోకపోయినా బాధతో ఓ విషయం చెబుతున్నా. ఇక నుంచి నా అభిమాన సంఘాలకు, ట్రస్ట్‌లతో నాకు సంబంధం లేదు. అయితే నన్ను ప్రేమించే అభిమానులకు మాత్రం నేను ఎప్పుడూ తోడుగా ఉంటాను' అని జగపతిబాబు ట్విట్టర్‌లో పేర్కొన్నారు.



## గ్రౌండ్ ఫ్లోర్ బలిసిందా..

### బాలకృష్ణకే వార్నింగ్ ఇచ్చిన మోక్షజ్ఞ

శ్రీలీల తన పక్కన హీరోయిన్‌గా నటిస్తుందని చెప్పగానే గ్రౌండ్ ఫ్లోర్ బలిసిందా అంటూ తనయుడు మోక్షజ్ఞ తనకు వార్నింగ్ ఇచ్చాడని భగవంత్ కేసరి ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌లో బాలకృష్ణ పేర్కొన్నాడు. ఆదివారం వరంగల్‌లో భగవంత్ కేసరి ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ వేడుక జరిగింది. ఈ వేడుకలో బాలకృష్ణ, కాజల్ అగర్వాల్‌తో పాటు శ్రీలీల పాల్గొన్నది. భగవంత్ కేసరి సినిమా షూటింగ్‌లో చిచ్చా అని పిలుస్తూ శ్రీలీల తనను టార్చర్ పెట్టిందని బాలకృష్ణ అన్నాడు. నెక్స్ట్ సినిమాలో మనం హీరోహీరోయిన్లుగా యాక్ట్ చేద్దామని ఓ సందర్భంలో శ్రీలీలతో చెప్పానని బాలకృష్ణ పేర్కొన్నాడు. "శ్రీలీల పక్కన హీరోగా యాక్ట్ చేసే విషయాన్ని నా భార్యతో పాటు కొడుకుతోనూ చెప్పాను. కుర్రహీరోను నెక్స్ట్ నేను రాబోతున్నాను. నువ్వేమో ఆవిడకు ఆఫర్ ఇస్తావు. గ్రౌండ్ ఫ్లోర్ బలిసిందా డాడీ అంటూ మోక్షజ్ఞ తనకు వార్నింగ్ ఇచ్చాడు" అని బాలకృష్ణ స్టేజ్‌పై చెప్పాడు. భగవంత్ కేసరి సినిమాతో దసరాకు డబుల్ ధమాకాను ఇవ్వబోతున్నామని బాలకృష్ణ ఈ ఈవెంట్‌లో పేర్కొన్నాడు.కాజల్ వెర్సటైల్ ఆర్టిస్ట్ అని, ఆమెతో యాక్ట్ చేసే అవకాశం ఎప్పుడు దొరుకుతుందా అని ఇన్నాళ్లు ఎదురుచూశానని బాలకృష్ణ తెలిపాడు. శ్రీలీల ప్రత్యేకమైన పాత్రలో అద్భుతమైన నటనను కనబరిచిందని, ఎన్నో సినిమాల్లో అవకాశాల్ని తెచ్చిపెట్టే గొప్ప పాత్ర ఇదని బాలకృష్ణ అన్నాడు. అతడి స్పీచ్ ఈ వేడుకకు హైలైట్‌గా నిలిచింది. భగవంత్ కేసరి సినిమా అక్టోబర్ 19న రిలీజ్ కానుంది. ఈ సినిమాకు అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నాడు. మరోవైపు మోక్షజ్ఞ రీఎంట్రీపై చాలా రోజులుగా టాలీవుడ్‌లో ప్రచారం జరుగుతోంది. అతడి డెబ్యూ మూవీకి దర్శకుడిగా పలువురి పేర్లు వినిపిస్తున్నాయి. భగవంత్ కేసరి సినిమా షూటింగ్ సెట్స్‌ను మోక్షజ్ఞ సందర్శించిన ఫొటోలు అప్పట్లో వైరల్ అయ్యాయి.



## అనసూయ ప్రేమ విమానం ప్రీమియర్ అప్‌డేట్

సంగీత్ శోభన్, శాన్వి మేఘన లీడ్ రోల్స్ లో నటిస్తున్న జీ 5 వెబ్ ప్రాజెక్ట్ ప్రేమ విమానం. సంతోష్ కట దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో అనసూయ భరద్వాజ్, వెన్నెల కిశోర్, దేవాన్ష్ నామా, అనిరుధ్ నామా, కల్పలత, సుప్రీత్, శైలజప్రియ ఇతర నటీనటులు కీ రోల్స్ పోషిస్తున్నారు. న్యూ ఏజ్ లవ్ స్టోరీ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంఛ్ టీజర్, ట్రైలర్ మంచి స్పందన రాబట్టుకుంటోంది. విభిన్న ప్రేమకథా చిత్రంగా తెరకెక్కుతున్న ఈ చిత్రం అక్టోబర్ 13న Zee5 ప్రీమియర్ కానుందని తెలియజేస్తూ.. ఓ వీడియో షేర్ చేసింది అనసూయ. ఇప్పుడీ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రానికి అనూప్‌రూబెన్స్ సంగీతం అందిస్తున్నాడు. అభిషేక్ పిక్చర్స్, జీ5తో కలిసి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తోంది. ప్రేమ విమానం చిత్రానికి జగదీష్ చీకటి కెమెరామెన్.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com